**జ.** పద్నాలుగు లోకములను ౦౧ : కృతకములు, ౦౨ : అకృతకములు, ౦౩ : కృతాకృతకములు అని మూడు భాగములుగా విభజించారు. వాటినే "ముల్లోకములు" అంటారు. అతల, వితల, సుతల, తలాతల, మహాతల, రసాతల, పాతాళములను ఏడు అధోలోకములు. భూలోకము, భువర్లోకము, సువర్లోకములను కలిపి మొత్తం పది లోకములను "కృతకము" లంటారు. ఇవి అవాంతర ప్రళయములో నశించి పోతాయి. జనోలోకము, తపోలోకము, సత్యలోకములను మూడింటిని "అకృతకము"లంటారు. ఈ మూడు లోకములు అవాంతర ప్రళయమున నశించవు. మహర్లోకమును "కృతకాకృతక"మంటారు. ఈ లోకము అవాంతర ప్రళయమున పాక్షికముగా నశించును.

**108.** ఎందుకు ఆళ్వార్లు దుఃఖిస్తున్నారు?

**జ.** "ఆళ్ళియెళ్ళ" మరియు "కఱ్ఱార్" పాశురములలో తాము అనుసంధించిన భగవద్గుణములను ప్రత్యక్షముగా అనుభవించుటకు ప్రయత్నము చేసి, అది ఫలించక ఆళ్వార్లు దుఃఖిస్తున్నారు.



## తి.మొ.(7-6) అవతారిక, తి.మొ.(7-6-1), తి.మొ.(7-6-2)

### ప్రశ్నలు & జవాబులు

109. "ఎజ్కాత్త" అంటే ఏమిటి? ఎందుకలా సంబోధించారు?
జ. "ఎజ్కాత్త" అంటే నర్తకుడు.

110. ఈ "పామరు" పాశురాలలో ఆళ్వార్ల దుఃఖాన్ని మాటలతో చెప్పలేము అని స్వామి _____ అనేవారు.
జ. ఈ "పామరు" పాశురాలలో ఆళ్వార్ల దుఃఖాన్ని మాటలతో చెప్పలేము అని స్వామి "అమ్మంగి అమ్మాళ్" అనేవారు.



## తి.మొ.(7-6-3), తి.మొ.(7-6-4), తి.మొ.(7-6-5)

### ప్రశ్నలు & జవాబులు

**111.** మన భక్తితో కానీ అనుష్ఠానంతో కానీ పరమాత్మను పొందగలమా?

**జ.** మన భక్తితో కానీ, అనుష్ఠానంతో కానీ పరమాత్మను పొందడం సాధ్యం కాదు. పరమాత్మ నిర్హేతుక కటాక్షము వలననే పరమాత్మను పొందగలుగుతాము.

**112.** బ్రహ్మదేవునికి నాలుగు ముఖాలు ఎందుకుంటాయి?

**జ.** నాలుగు వేదములను పారాయణ చేయుట కొఱకై బ్రహ్మదేవునికి నాలుగు ముఖాలుంటాయి.

**113.** నేటి వ్యాఖ్యానపరంగా శ్రీమన్నారాయణుడు, బ్రహ్మ మరియు రుద్రులకు స్వరూపనిరుపకాలు (గుర్తులు)గా వేటిని చెప్పారు?

**జ.** నేటి వ్యాఖ్యానపరంగా తేనెలూరు పుష్పములతో కూడిన తులసిమాలలను కిరీటమున ధరించిన వాడు, నాలుగు ముఖములు గలవాడు మరియు కూర్చ బడిన అందమైన ఎఱ్ఱ గన్నేరు పుష్ప మాలలు ధరించు జటలు కలవాడు అని క్రమముగా శ్రీమన్నారాయణుడు, బ్రహ్మ మరియు రుద్రులకు స్వరూప నిరుపకాలు (గుర్తులు)గా చెప్పారు.

**114.** ఆళ్వార్లు పామరు తి.మొ.లో 1, 2 పాశురాలలో పరాత్పరుడే _______ అని మరియు 3, 4, 5, 6, 7 పాశురాలలో _______ అని తెలిపారు.

**జ.** ఆళ్వార్లు పామరు తి.మొ.లో 1, 2 పాశురాలలో పరాత్పరుడే ప్రాప్యము (పొంద దగిన ఫలము) అని మరియు 3, 4, 5, 6, 7 పాశురాలలో ప్రాపకము (పొందుటకు ఉపాయము) అని తెలిపారు.



## తి.మొ.(7-6-6), తి.మొ.(7-6-7), తి.మొ.(7-6-8)

### ప్రశ్నలు & జవాబులు

**115.** మనము స్వామిని ఆశ్రయించే విధము ఏమిటి?

**జ.** మనము మొట్టమొదట శ్రీమహాలక్ష్మి అమ్మవారిని ఆశ్రయించాలి. తదనంతరము శ్రీమన్నారాయణుని ఆశ్రయించాలి. వారిరువురినీ కలిపి ఒకటిగా సేవించుకోవాలి.

**116.** "పామరు" తి.మొ.లో 2వ పాశురానికి, 7వ పాశురానికి వ్యత్యాసమేమిటి?

**జ.** "పామరు" తి.మొ.లో 2వ పాశురములో బ్రహ్మ రుద్రేంద్రాదులకు అంతర్యామియై యున్నవానిగా స్వామిని సేవించిన నమ్మాళ్వార్లు 7వ పాశురములో శారదాపతియైన బ్రహ్మ, పార్వతీపతియైన రుద్రుడు, శచీపతియైన ఇంద్రుడు అని సంబోధిస్తూ వారి దంపతులకు కూడా అంతర్యామియైయున్న స్వామిని సేవించాలని కోరుకుంటున్నారు. అంతేకాక పరమాత్మ తను సృష్టించిన బ్రహ్మరుద్రేంద్రాదులను తానొక తండ్రి స్థానంలో ఉండి గృహస్థులుగా తీర్చిదిద్దిన విషయాన్ని కూడా నొక్కి చెబుతున్నారు.



## తి.మొ.(7-6-6), తి.మొ.(7-6-7), తి.మొ.(7-6-8)

**ప్రశ్నలు & జవాబులు**

**117.** శ్రీరాముడు మాలి, సుమాలి ఇత్యాది అసురులను సంహరించగా ఆళ్వార్లు "మాలి"ని మాత్రమే ఎందుకు ఉటంకించారు?

**జ.** మాలి మొదలగుగాగల అసురులలో అత్యంత బలశాలియైన మాలిని సంహరించిన శ్రీరామచంద్రుడు సామాన్యులైన సుమాలి మొదలగు అసురులను సంహరించడం పెద్ద విషయమేమీ కాదు కావున శ్రీరామచంద్రుడు మాలి, సుమాలి ఇత్యాది అసురులను సంహరించినప్పటికినీ, ఆళ్వార్లు "మాలి" ని మాత్రమే ఉటంకించారు.

**118.** ఆళ్వార్లు తమ పాశురాలలో ఎందుకు బ్రహ్మరుద్రేంద్రాదుల ప్రస్తావన తెచ్చారు?

**జ.** బ్రహ్మరుద్రేంద్రాదులు ఉన్నత పదవులలో ఉన్నప్పటికినీ వారి వారి కర్తవ్యములను పరమాత్మ వారిలో అంతర్యామిగా ఉంటూ నెఱవేర్చుతున్నాడని తెలుపుటకు, సర్వేశ్వరుని ఐశ్వర్యమును విశదపరుచుటకు మరియు అంత గొప్ప వారు పరమాత్మ అధీనంలో ఉన్నట్లే, తాను కూడా ఆ పరమాత్మ అధీనంలో ఉన్నానని తెలుపుటకై ఆళ్వార్లు తమ పాశురములలో బ్రహ్మ రుద్రేంద్రాదుల ప్రస్తావన తెచ్చారు.

**తి.మొ.(7-6) పామరు పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=rDMfP_99Onw&list=PLaXO6I4dXRbk-pluaYqaV4RrRLe6ooeto&index=6

**తి.మొ.(7-6) పామరు పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbk-pluaYqaV4RrRLe6ooeto



## తి.మొ.(7-6-9), తి.మొ.(7-6-10), తి.మొ.(7-6-11)

### ప్రశ్నలు & జవాబులు

119. సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుని "అవిజ్ఞాతా" అనడంలో అర్థమేమిటి?

జ. సర్వేశ్వరుడైన శ్రీమన్నారాయణుని "అవిజ్ఞాతా" అంటారు. అంటే ఆ పరమాత్మ ఆశ్రితుల పట్ల వాత్సల్యము చేత వారి దోషములను గుర్తించనట్లు ఉంటాడని అర్థము.

120. "పామరు" పాశురాలలో పరాత్పరుడే ఇష్టప్రాప్తి - అనిష్టనివృత్తి అనుగ్రహిస్తారని తెలిపిన పాశురాలు ఏవి?

జ. "పామరు" దశకములో పరాత్పరుడే ఇష్టప్రాప్తిని అనుగ్రహిస్తాడని "8, 9 పాశురములలో" మరియు అనిష్టనివృత్తిని అనుగ్రహిస్తాడని "10వ పాశురములో" తెలియజేసారు.

121. "పామరు" పాశురాల ఫలశృతి ఏమిటి?

జ. "పామరు" పాశురములను సేవించిన వారలను భాగవత కైంకర్యమునందు చపలురాండ్రైన పరమపదవాసులు గుంపుగా చేరి మంగళాశాసనములు చేసి చామరకైంకర్యము చేయుదురని ఫలశ్రుతి చెప్పబడినది.

122. ఆళ్వార్లు పరమాత్మని "పెరియ పరఞ్జోది పుక్కవరియే" అని సంభోదించుటలో అంతరార్థమేమిటి?

జ. అవతార పరిసమాప్తి చేసి పరమ పదమున ప్రవేశించిన శ్రీకృష్ణ పరమాత్మకు పాండవ విరోధులపై కోపము ఉపశమింపక పోవడం వలన శత్రునిరసన అనే అనిష్టనివృత్తిని తలచి ఆళ్వార్లు పరమాత్మని "పెరియ పరఞ్జోది పుక్క వరియే" అని సంభోదించారు.



*1. ఏజై*యరావి ఉణ్ణుం । ఇణై కూర్ట్రంగొలో అరియేన్ ।
ఆజి* అం కణ్ణపిరాన్ । తిరుక్కణ్ గళ్ కొలో అరియేన్ ॥
శూజ*వుం తామరై నాణ్మలర్ పోల్ । వందు తోన్రుం కండీర్ ।
తోజి*యర్ గాళ్ అన్నైమీర్ । ఎన్ శెయ్ గేన్ తుయరాట్టి ఏనే ॥ (2) 3627
2. ఆట్టియుం తూర్ట్రియుం నిన్రు । అన్నై మీర్ ఎన్నై నీర్ నలిందెన్ ।
మాట్టుయర్ కర్పగత్తిన్ । వల్లియో కొజుం*దో అరియేన్ ॥
ఈట్టియ వెణ్ణెయ్ ఉండాన్ । తిరుమూక్కు ఎనదావి యుళ్ళే ।
మాట్టియ వల్ విళక్కిన్ । శుడరాయ్ నిర్కుం వాలియదే ॥
3. వాలియదు ఓర్ కనికొల్ । వినై యాట్టియేన్ వల్వినై కొల్ ।
కోలం తిరళ్ పవళ । క్కొజుం* తుండం కొలో అరియేన్ ॥
నీల నెడు ముగిల్ పోల్ । తిరుమేని అమ్మాన్ తొండైవాయ్ ।
ఏలుం తిశై యుళ్ ఎల్లాం । వందు తోన్రుం ఎన్నిన్ ఉయిర్క్కే ॥
4. ఇన్నుయిర్క్కు ఏజు*యర్ మేల్ । వళైయుం ఇణై నీల విర్ కొల్ ।
మన్నియ శీర్ మదనన్ । కరుప్పు చ్చిలై కొల్ ॥ మదనన్
తన్నుయిర్ త్తాదై । కణ్ణ పెరుమాన్ పురువ మవైయే ।
ఎన్నుయిర్ మేలన వాయ్ । అడుకిన్రన ఎన్రు నిన్రే ॥
5. ఎన్రు నిన్రే తిగజుం* । శెయ్య ఈన్ శుడర్ వెణ్ మిన్నుక్కొల్ ।
అన్రి ఎన్నావి అడుం । అణి ముత్తంగొలో అరియేన్ ॥
కున్రం ఎడుత్త పిరాన్ । మురువల్ ఎనదావి అడుం ।
ఒన్రుం అరిగిన్రి లేన్ । అన్నై మీర్ ఎనక్కు ఉయ్ విడమే ॥

6. ఉయ్ విడం ఏజ*యర్కుం । అశురర్కుం అరక్కర్ గట్కుం ।
ఎవ్విడం ఎన్రు ఇలంగి । మకరం తజై*క్కుం తళిర్ కొల్ ॥
పైవిడ పాంబణై యాన్ । తిరుక్కుండల క్కాదుగళే ।
కైవిడల్ ఒన్రుం ఇన్రి । అడుగిన్రన కాణ్మిన్ గళే ॥
7. కాణ్మిన్ గళ్ అన్నైయర్ కాళ్ ఎన్రు । కాట్టుంవగై అరియేన్ ।
నాణ్ మన్ను వెణ్ తింగళ్ కొల్ । నయందార్ గట్కు నచ్చుఇలై కొల్ ॥
శేణ్ మన్నునాల్ తడం తోళ్ । పెరుమాన్ తన్ తిరునుదలే ।
కోళ్ మన్ని ఆవి అడుం । కొడియేన్ ఉయిర్ కోళ్ ఇజై*త్తే ॥
8. కోళ్ ఇజై* త్తామరైయుం । కొడియుం పవళముం విల్లుం ।
కోళ్ ఇజై* త్తణ్ ముత్తముం । తళిరుం కుళిర్ వాన్ పిరైయుం ॥
కోళ్ ఇజై*యా ఉడైయ । కొజుం* శోది వట్టం గొల్ । కణ్ణన్
కోళ్ ఇజై* వాణ్ ముగమాయ్ । కొడియేన్ ఉయిర్ కొళ్ గిన్రదే ॥
9. కొళ్ గిన్ర కోళ్ ఇరుళై । శుగిరం దిట్ట కొజుం* శురుళిన్ ।
ఉళ్ కొండ నీల నల్ నూల్ తజై* కొల్ । అన్రుమాయన్ కుజ*ల్ ॥
విళ్ గిన్ర పూం తణ్ తుజా*య్ । విరై నార వందు ఎన్నుయిరై ।
కళ్ గిన్ర వారరి ఈర్ । అన్నై మీర్ కజ*రా నిర్ట్రిరే ॥
10. నిర్ట్రి ముర్ట్రిత్తు ళెన్రు । నెరిత్త కైయరాయ్ । ఎన్నై నీర్
శుర్ట్రియుం శూజ్ ం* దుం వైదిర్ । శుడర్ శోది మణి నిరమాయ్ ॥
ముర్ట ఇమ్మూ ఉలగుం । విరిగిన్ర శుడర్ ముడిక్కే ।
ఒత్తుమై క్కొండదు ఉళ్ళం । అన్నై మీర్ నశై ఎన్ నుంగట్కే ॥

*11. కట్కరియ పిరమన్ శివన్ । ఇందిరన్ ఎన్ను ఇవర్కుం ।
కట్కరియ కణ్ణనై । కురుగూర్ శడగోపన్ శొన్న ॥
ఉట్కుడై ఆయిరత్తుళ్ । ఇవైయుం ఒరు పత్తుం వల్లార్ ।
ఉట్కుడై వానవ రోడు । ఉడనాయ్ ఎన్రుం మాయారే ॥ (2) 3637

## తి.మొ.(7-7) ఏళైయరావి పాశురాలు

## తి.మొ.(7-7) అవతారిక, తి.మొ.(7-7-1), తి.మొ.(7-7-2)

**ప్రశ్నలు & జవాబులు**

**123.** తి.మొ.(5-5) ఎజ్ఞనేయో కి ఈ తి.మొ.కి వ్యత్యాస మేమిటి?

**జ.** తి.మొ. (5-5) "ఎజ్ఞనేయో" పాశురములలో ఆళ్వార్లు ప్రీతిని - అప్రీతిని సమానముగా ప్రకటితము చేస్తారు. ఈ తి.మొ.(7-7)లో "ఏళైయరావి" పాశురములలో అప్రీతిని ఎక్కువగా ప్రకటితము చేస్తారు.

**124.** పరాఙ్కుశ నాయికగా ఆళ్వార్లు ఇప్పటి వరకు ఎన్ని తి.మొ.లు అనుగ్రహించారు? వాటికి, ఈ తి.మొ.కి వ్యత్యాస మేమిటి?

**జ.** పరాఙ్కుశ నాయికగా ఆళ్వార్లు ఇప్పటి వరకు 11 తి.మొ.లు అనుగ్రహించారు. వాటిలో పోల్చితే ఆళ్వార్లు ఈ తి.మొ. లో మునుపటి అనుభవముతో పాటు క్రొత్త అనుభవము కూడా కోరుకుంటున్నారు.

**125.** కణ్ణపిరాన్ తిరునేత్రములను ______తో మరియు ______తో పోల్చారు.

**జ.** కణ్ణపిరాన్ తిరునేత్రములను నవజాత పుండరీకములతో మరియు మృత్యుద్వయముతో పోల్చారు.



# తి.మొ.(7-7) అవతారిక, తి.మొ.(7-7-1), తి.మొ.(7-7-2)

**ప్రశ్నలు & జవాబులు**

**126.** స్వామి తిరునాసికను _______, _______తో ఉపమానం చెప్పారు.

**జ.** స్వామి తిరునాసికను ప్రకాశవంతమైన దీపముతో మరియు కల్పలతతో పోల్చారు.

**127.** "ఆట్టియుమ్" "తూత్తియుమ్" అనే పాశుర పదాలకు వ్యత్యాస మేమిటి?

**జ.** "ఆట్టియుమ్" అంటే ఏకాంతంలో అనునయించి చెప్పడం. "తూత్తియుమ్" అంటే నలుగురులోను మందలించి చెప్పడం అని అర్థము.

**128.** శ్రీకృష్ణపరమాత్మ ఎందుకు నవనీత చౌర్యం చేసే వాడు?

**జ.** శ్రీకృష్ణపరమాత్మ ఆశ్రితుల కర స్పర్శ కలిగిన నవనీతమని నవనీత చౌర్యం చేసే వాడు.



## తి.మొ.(7-7-3), తి.మొ.(7-7-4), తి.మొ.(7-7-5)

**ప్రశ్నలు & జవాబులు**

129. ఒకదానిని మించి మరొకటి నాయికను బాధిస్తున్నాయి ... ఇంతకీ ఏమిటవి?

జ. శ్రీకృష్ణ పరమాత్మ యొక్క విలక్షణమైన పగడపు తునకవలె ప్రకాశిస్తున్న అందమైన ఎఱ్ఱని బింబాధరములు (దొండపండు వంటి పెదవులు), మన్మథుని చెఱకు వింటిని తలపోయుచు జంట విల్లుల వలె శోభిల్లుతున్న కనుబొమలు, అందమైన ముత్యములవలె మెఱయుచున్న తెల్లని పలువరుస మరియు అధరముల యెఱ్ఱదనమును వృద్ధి చేయు చున్న చక్కని, తెల్లని, మెఱుపు వంటి చిఱునగవు ఒకదానితో ఒకటి పోటీ పడుతు పరాంకుశ నాయికను బాధిస్తున్నాయి.

130. ఇది ఒక్కటి బాగుంటే మిగిలినవన్నీ కూడా మరింత బాగుంటాయి...ఏమిటది?!

జ. చిఱునవ్వు ఒక్కటి బాగుంటే మిగిలినవి అన్నీ కూడా మరింత బాగుంటాయి.

131. "ఆనృశంస్యము" అంటే ఏమిటి?

జ. "ఆనృశంస్యము" అంటే దయ లేదా కృప అని అర్థం.

132. శ్రీకృష్ణపరమాత్మ యొక్క కనుబొమ్మలను _______తో పోల్చారు.

జ. శ్రీకృష్ణపరమాత్మ యొక్క కనుబొమ్మలను మన్మథుని చెఱకు వింటితో పోల్చారు.

133. నాయిక "వల్ వినై" అంటూ తమ పాపాలు క్రూరమైనవి అని ఎందుకన్నారు?

జ. అమృతతుల్యమైన శ్రీకృష్ణ పరమాత్మ బింబాధరములు పరాంకుశ నాయికను బాధిస్తున్న కారణమున భోగ్యమైన ఆ బింబాధరములు నాయికకు విషతుల్యమై గోచరిస్తున్నాయి. అలా తోచుటకు కారణము తన పాపములే అని భావించిన నాయిక "వల్ వినై" అంటూ తమ పాపాలు క్రూరమైనవని అంటున్నారు.



# తి.మొ.(7-7-6), తి.మొ.(7-7-7), తి.మొ.(7-7-8)

**ప్రశ్నలు & జవాబులు**

134. అందరికీ "ఔషధం (మందు)" అయినవాడు నాయికకు మాత్రం ఏమవుతున్నాడు?!

జ. అందరికీ "ఔషధం (మందు)" అయిన ఆ శ్రీకృష్ణ పరమాత్మ నాయికకు మాత్రం విషతుల్యమౌతున్నాడు.

135. పరాత్పరుని దివ్యతిరుమేని సౌందర్యవర్ణనలో ఈక్రింది వాటిని జతపరచండి:

| | |
|---|---|
| అ) కనుబొమ్మలు | జ్యోతిర్మండలం |
| ఆ) తిరునేత్రములు | ముత్యములు |
| ఇ) తిరునాసిక | చిగురు |
| ఈ) ఫాలభాగం | తామరలు |
| ఉ) చిరునవ్వు | పగడం |
| ఊ) తిరుఅధరములు | ధనస్సు |
| ఋ) చెవులు | చల్లని చంద్రుడు |
| ఎ) తిరుముఖమండలం | తీగ |

జ.

| | |
|---|---|
| అ) కనుబొమ్మలు | ధనస్సు |
| ఆ) తిరునేత్రములు | తామరలు |
| ఇ) తిరునాసిక | తీగ |
| ఈ) ఫాలభాగం | చల్లని చంద్రుడు |
| ఉ) చిరునవ్వు | ముత్యములు |
| ఊ) తిరుఅధరములు | పగడం |
| ఋ) చెవులు | చిగురు |
| ఎ) తిరుముఖమండలం | జ్యోతిర్మండలం |



## తి.మొ.(7-7-6), తి.మొ.(7-7-7), తి.మొ.(7-7-8)

**ప్రశ్నలు & జవాబులు**

**136.** ఈడు వ్యాఖ్యానంలోని జీ.అ. (జీయర్ అరుంబదం) మరియు అ.అ.వి. (అడ్డైవిళన్దాన్ అరుంబదం విళక్కమ్) ఎవరెవరు అనుగ్రహించారు?

**జ.** ఈడు వ్యాఖ్యానంలోని జీ.అ. (జీయర్ అరుంబదం) మరియు అ.అ.వి. (అడ్డైవిళన్దాన్ అరుంబదం విళక్కమ్) స్వామి శ్రీరామానుజ జీయర్ మరియు స్వామి ఆత్తాన్ జీయర్ క్రమముగా అనుగ్రహించారు.

**తి.మొ.(7-7) ఏళైయరావి పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=nSwYvEpge7Q&list=PLaXO6I4dXRbnJUzcEijFbgLXg8ju2gBJ3&index=6

**తి.మొ.(7-7) ఏళైయరావి పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbnJUzcEijFbgLXg8ju2gBJ3



## తి.మొ.(7-7-9),తి.మొ.(7-7-10), తి.మొ.(7-7-11)

**ప్రశ్నలు & జవాబులు**

**137.** సర్వేశ్వరుని సకలావయవాలకు ఉపమానం చెప్పిన నాయిక మరి స్వామి కేశములకు ఎలా చెప్తున్నారు?

**జ.** సర్వేశ్వరుని సకల అవయవములకు ఉపమానములు చెప్పిన పరాంకుశ నాయిక ప్రళయ కాలమున లోకము లన్నింటినీ ఆవరించిన దట్టమైన చీకటి పైభాగమును తొలగించగా లోపల వ్యాపించి యున్న గాఢమైన చీకటిని పోలిన దారముల సమూహముతో స్వామి కేశములకు పోలిక చెప్తున్నారు.

**138.** అందరికీ స్వామి అయిన పరాత్పరుడ్ని "దొంగ" అని ఎందుకు భావిస్తున్నారు నాయిక?

**జ.** చలనశీలయైన తన ఆత్మను తన ఇష్టమును తెలుసుకొనకుండా పరమాత్మ వశపఱచు కున్నాడని పరాంకుశ నాయిక పరమాత్ముణ్ణి "దొంగ" అని భావిస్తున్నారు.

**139.** "కోళ్ ఇరుళై" అంటే ఏమిటి?

**జ.** "కోళ్ ఇరుళై" అంటే దట్టమైన చీకటి.

**140.** ఈ తి.మొ. ఫలశ్రుతి ఏమిటి?

**జ.** ఈ "ఏழையరావి" తి.మొ. పాశురముల ననుసంధించిన వారు "నిత్య భగవద్గుణానుభవము లభించు విధముగా నిత్యసూరులతో విశ్లేషము లేకుండా నిత్యము వారిని కూడి ఉంటారు" అని ఫలశ్రుతి చెప్ప బడినది.



*1. మాయా వామననే । మదుశూదా నీ అరుళాయ్ ।
తీయాయ్ నీరాయ్ నిలనాయ్ । విశుంబాయ్ కాలాయ్ ॥
తాయాయ్ తందైయాయ్ మక్కళాయ్ । మర్టృమాయ్ ముర్టృమాయ్ ।
నీయాయ్ నీ నిన్రవారు । ఇవై ఎన్న నియాయంగళే ॥ (2) 3638
2. అంగణ్ మలర్ తణ్ తుజా*య్ ముడి । అచ్చుదనే అరుళాయ్ ।
తింగళుం ఇా ఇరుమాయ్ । శెజుం* పల్ శుడరాయ్ ఇరుళాయ్ ॥
పొంగు పాజి* మజై* యాయ్ । పుగజా*య్ ప్పజి*యాయ్ పిన్నుం నీ ।
వెంకణ్ వెంకూర్టృము మాయ్ । ఇవై ఎన్న విశిత్తిరమే ॥
3. శిత్తిర త్తేర్ వలవా । తిరు చ్చక్కరత్తాయ్ అరుళాయ్ ।
ఎత్తనై ఓర్ ఉగముం । అవైయాయ్ అవర్టృళ్ ఇయలుం ॥
ఒత్త ఒణ్ పల్ పొరుళ్ గళ్ । ఉలప్పిల్లన వాయ్ వియవాయ్ ।
విత్తగత్తాయ్ నిర్టృ నీ । ఇవై ఎన్న విడ మంగళే ॥
4. కళ్ళ విజ్* తామరై క్కణ్ । కణ్ణనే ఎన క్కొన్ర అరుళాయ్ ।
ఉళ్ళదుం ఇల్లదుమాయ్ । ఉలప్పిల్లన వాయ్ వియవాయ్ ॥
వెళ్ళ త్తడం కడలుళ్ । విడ నాగణై మేల్ మరువి ।
ఉళ్ళ ప్పల్ యోగు శెయిది । ఇవై ఎన్న ఉపాయంగళే ॥
5. పాశంగళ్ నీక్కి । ఎన్నై ఉనక్కే అర కొండిట్టు । నీ
వాశ మలర్ తణ్ తుజా*య్ ముడి । మాయవనే అరుళాయ్ ॥
కాయముం శీవనుమాయ్ । కజి*వాయ్ పిరప్పాయ్ పిన్నుం నీ ।
మాయంగళ్ శెయితు వైత్తి । ఇవై ఎన్న మయక్కుక్కళే ॥
6. మయక్కా వామననే । మదియాం వణ్ణం ఒన్రు అరుళాయ్ ।
అయర్ప్పాయ్ తేర్టృము మాయ్ । అజ*లాయ్ కుళిరాయ్ వియవాయ్ ॥
వియప్పాయ్ వెన్రిగళాయ్ । వినైయాయ్ ప్పయనాయ్ పిన్నుం నీ ।
తుయక్కాయ్ నీ నిన్రవారు । ఇవై ఎన్న తుయరంగళే ॥
7. తుయరంగళ్ శెయ్యుం కణ్ణా । శుడర్ నీళ్ ముడియాయ్ అరుళాయ్ ।
తుయరం శెయ్ మానంగళాయ్ । మదనాగి ఉగవై గళాయ్ ॥
తుయరం శెయ్ కామంగళాయ్ । తులైయాయ్ నిలైయాయ్ నడైయాయ్ ।
తుయరంగళ్ శెయిదు వైత్తి । ఇవై ఎన్న శుండాయంగళే ॥
8. ఎన్న శుండా యంగళాల్ । నిన్రిట్టాయ్ ఎన్నై ఆళుం కణ్ణా ।
ఇన్నదోర్ తన్మైయై ఎన్రు । ఉన్నై యావర్కుం తేర్టృ అరియై ॥
మున్నియ మూ ఉలగుం అవైయాయ్ । అవర్టైృ పడైత్తు ।
పిన్నుం ఉళ్ళాయ్ పురత్తాయ్ । ఇవై ఎన్న ఇయర్ కై గళే ॥
9. ఎన్న ఇయర్కై గళాల్ । ఎంగనే నిన్రిట్టాయ్ ఎన్ కణ్ణా ।
తున్న కర శరణ ముదలాగ । ఎల్లా ఉరుప్పుం ॥
ఉన్న శువై యొళి । యూరు ఒలి నార్టృ ముర్టృం నీయే ।
ఉన్నై ఉణర ఉరిల్ । ఉలప్పిల్లై నుణుక్కం గళే ॥
10. ఇల్లై నుణుక్కంగళే । ఇదనిల్ పిరుదు ఎన్నుం వణ్ణం ।
తొల్లైనల్ నూలిల్ శొన్న । ఉరువుం అరువుం నీయే ॥
అల్లి తుజా*య్ అలంగల్ । అణి మార్ప ఎన్ అచ్చుతనే ।
వల్లదోర్ వణ్ణం శొన్నాల్ । అదువే ఉనక్కు ఆం వణ్ణమే ॥

*11. ఆం వణ్ణ మిన్న తొన్రెన్రు । అరివ దరియ అరిరైయె ।
ఆం వణ్ణత్తాల్ । కురుగూర్ చడగోపన్ అరిందు ఉరైత్త ॥
ఆం వణ్ణం ఒణ్ తమిజ్* గళ్ । ఇవై ఆయిరత్తుళ్ ఇప్పత్తుం ।
ఆం వణ్ణత్తాల్ ఉరైప్పార్ । అమైందార్ తమక్కు ఎన్రైక్కుమే ॥ (2) 3648

## తి.మొ.(7-8) మాయావామననే పాశురాలు

# తి.మొ.(7-8) అవతారిక, తి.మొ.(7-8-1), తి.మొ.(7-8-2), తి.మొ.(7-8-3)

## ప్రశ్నలు & జవాబులు

141. అందరూ కావాలనుకొనేది ఏది?!! కష్టపడైనా తొలగించుకోవాలనుకునేది ఏది?!!!
జ. అందరూ కావాలని కోరుకునేది "కీర్తి"; కష్టపడైనా తొలగించుకోవాలనుకునేది "అపనింద".

142. ఈ తి.మొ. మొత్తాన్ని సంగ్రహంగా ______ అనే ఒక్క పదంలో చెప్పారు.
జ. ఈ "మాయావామననే" తిరువాయ్మొళ్ళి మొత్తాన్ని సంగ్రహంగా "మాయ" అనే ఒక్క పదంలో చెప్పారు.

143. గ్రహనక్షత్రాలను తెలిపే పాశురపదం వ్రాయండి.
జ. గ్రహనక్షత్రాలను తెలిపే పాశురపాదం "శెఱ్ఱమ్ పల్ శుడరాయ్"

144. "శిత్తరత్తేర్ వలవా" అంటే ఏమిటి?
జ. "శిత్తరత్తేర్ వలవా" అంటే "చిత్రముగా తేరు నడుపువాడా!" అని అర్థము.



## తి.మొ.(7-8-4), తి.మొ.(7-8-5), తి.మొ.(7-8-6), తి.మొ.(7-8-7)

### ప్రశ్నలు & జవాబులు

**145.** ఎన్నటికీ మారనిది, ఎప్పటికీ ఒకే పేరుతో ఉండేది ఏది?

**జ.** ఎన్నటికీ మారనిది, ఎప్పటికీ ఒకే పేరుతో ఉండేది " ఆత్మ".

**146.** ఈ తి.మొ.కి ఉయిర్ పాట్టు (ప్రధానమైన పాశరము) ఏది?

**జ.** ఈ తి.మొ.కి ఉయిర్ పాట్టు (ప్రధానమైన పాశరము) "పాశజ్గళ్ నీక్కి । ఎన్నై ఉనక్కే అఱ కొణ్డిట్టు । ......" అనే ఐదవ పాశురము.



## తి.మొ.(7-8-4), తి.మొ.(7-8-5), తి.మొ.(7-8-6), తి.మొ.(7-8-7)


**ప్రశ్నలు & జవాబులు**

**147.** ఈ "మాయావామననే" తి.మొ.కి గత తి.మొ.లలో దేనికి కించిత్ సామ్యము కనిపిస్తుంది? ఏ విధంగా?

**జ.** ఈ "మాయావామననే" తి.మొ.కి ఆరవ శతకం - మూడవ దశకం (నల్కురవుమ్) తి.మొ.కి కించిత్ సామ్యము కనిపిస్తుంది. "నల్కురవుమ్" లో ఆళ్వార్లు పరమాత్మ వ్యాపకత్వమును, పరస్పర విరుద్ధ వస్తువులలో స్వామి వేంచేసి ఉన్న స్థితిని వర్ణిస్తారు. "మాయావామననే" లో ఆళ్వార్లు జగదాకారముగా దర్శన మిస్తున్న స్వామి వైభవానికి ఆశ్చర్య చకితు లౌతున్నారు.

**148.** గతంలో ______ తి.మొ.లో స్వామి కిరీట సౌందర్యాన్ని కీర్తించిన ఆళ్వార్లు ఇప్పుడు అదే తమను బాధిస్తుందని అంటున్నారు.

**జ.** గతంలో మూడవ శతకం - మొదటి దశకం (ముడిచ్చోదియాయ్ । ఉనదు ముడిచ్చోది........) తి.మొ.లో స్వామి కిరీట సౌందర్యాన్ని కీర్తించిన ఆళ్వార్లు ఇప్పుడు ఈ "మాయావామననే" తి.మొ. లో అదే తమను బాధిస్తుందని అంటున్నారు.



## తి.మొ.(7-8-8), తి.మొ.(7-8-9), తి.మొ.(7-8-10), తి.మొ.(7-8-11)


### ప్రశ్నలు & జవాబులు

149. పరమాత్మ దయ అక్కరలేకుండానే మన పని మనం చేయవచ్చా (చేయగలమా)?!

జ. పరమాత్మ అనుగ్రహము లేకుండా మన పని మనం చేసుకొనలేము. కానీ నమ్మాళ్వార్ల లనుగ్రహించిన "తిరువాయ్ మొழி" ప్రబంధములో ఏడవ శతకము (పత్తు)లో యెనిమిదవ దశకమైన "మాయావామననే" పాశురముల ననుసంధించిన వారు పరమాత్మ అనుగ్రహమునకు వేచి ఉండకుండా తాము తలపెట్టిన పనులను తాము నిరాటంకముగా చెయ్యగల్గుతారు.

150. "అన్తర్బహిశ్చ..." అనే ఉపనిషత్ వాక్యమునకు సమమైన పాశురపదం వ్రాయండి.

జ. "అన్తర్బహిశ్చ..." అనే ఉపనిషత్ వాక్యమునకు సమమైన పాశురపదం "ప్పడైత్తు ఉళ్ళాయ్ పుఱత్తాయ్ ।"



## తి.మొ.(7-8-8), తి.మొ.(7-8-9), తి.మొ.(7-8-10), తి.మొ.(7-8-11)

**ప్రశ్నలు & జవాబులు**

151. _______, _______ మాలలతో శ్రియఃపతి వక్షస్థలం అలంకృతమై ఉన్నది.


జ. తామరపూల మాలలు , తులసి మాలలతో శ్రియఃపతి వక్షస్థలము అలంకృతమై ఉన్నది.

152. పంచ కర్మేంద్రియాలు మరియు పంచ జ్ఞానేంద్రియాలు వ్రాయండి.

జ. పంచ కర్మేంద్రియాలు: వాక్ (నాలుక) - పాద (చరణములు) - పాణి (కరములు) - పాయు (మల ద్వారము) - ఉపస్థ (మూత్ర ద్వారము) మరియు పంచ జ్ఞానేంద్రియాలు: త్వక్ (చర్మము) - చక్షు (నేత్రములు) - శ్రోత (కర్ణములు) - జిహ్వ (నాలుక) - ఘ్రాణము (ముక్కు).

**తి.మొ.(7-8) మాయావామననే పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=5SEQnFKu2cg&list=PLaXO6I4dXRbmPwQ3Rid6qNMY6LTOUtpN2&index=5

**తి.మొ.(7-8) మాయావామననే పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbmPwQ3Rid6qNMY6LTOUtpN2



# తి.మొ.(7-9) ఎన్ట్రైక్కుమ్ పాశురాలు

*1. ఎన్ఱైక్కుం ఎన్నై । ఉయ్య క్కొండు పోగియ ।
అన్ఱైక్కు అన్రు ఎన్నై । తన్నాక్కి ఎన్నాల్ తన్నై ॥
ఇన్ తమిజ్* పాడియ ఈశనై । ఆదియాయ్ -
నిన్ర ఎన్ శోదియై । ఎన్ శొల్లి । నిర్పనో ॥ (2) 3649

2. ఎన్ శొల్లి నిర్పన్ । ఎన్ ఇన్నుయిర్ ఇన్రు ఒన్రాయ్ ।
ఎన్ శొల్లాల్ యాన్ శొన్న । ఇన్ కవి ఎన్పిత్తు ॥
తన్ శొల్లాల్ తన్ తన్నై । కీర్తిత్త మాయన్ । ఎన్
మున్ శొల్లుం । మూ ఉరువాం ముదల్వనే ॥

3. ఆముదల్వ నివ నెన్రు । తన్ తేర్ఱి । ఎన్
నా ముదల్ వందు పుగుందు । నల్ ఇన్ కవి॥
తూముదల్ పత్తర్కు । తాన్ తన్నైశొన్న ।ఎన్
వాయ్ ముదలప్పనై । ఎన్రు మరప్పనో ॥

4. అప్పనై ఎన్రు మరప్పన్ । ఎన్నాగియే ।
తప్పు తలిన్రి । తన్నై క్కవితాన్ శొల్లి ॥
ఒప్పిలా తీవినై యేనై । ఉయ్య క్కొండు ।
శెప్పమే శెయిదు । తిరిగిన్ర శీర్ కండే ॥

5. శీర్ కండు కొండు । తిరుందు నల్లిన్ కవి ।
నేర్ పడయాన్  శొల్లుం । నీర్మై ఇలా మైయిల్ ॥
ఏర్విలా ఎన్నై । తన్నాక్కి ఎన్నాల్ తన్నై ।
పార్ పరవిన్ కవి । పాడుం పరమరే ॥

6. ఇన్ కవి పాడుం । పరమ కవి గళాల్ ।
తన్ కవితాన్ తన్నై । ప్పాడు వియాదు ॥ ఇన్రు
నన్గు వందు ఎన్నుడ నాక్కి । ఎన్నాల్ తన్నై ।
వన్ కవి పాడుం । ఎన్ వైకుంద నాదనే ॥

7. వైకుంద నాదన్ । ఎన్ వల్వినై మాయందర ।
శెయ్ కుందన్ తన్నై । ఎన్నాక్కి ఎన్నాల్ తన్నై ॥
వైకుంద నాగ పుగజ* । వణ్ ఇన్ కవి ।
శెయికుందన్ తన్నై । ఎన్నాళ్ శిందిత్తు ఆర్వనో ॥

8. ఆర్వనో ఆజి* అంగై । ఎంబిరాన్ పుగజ్* ।
పార్ విణ్ణీర్ ముర్ఱుం । కలందు పరుగిలుం ॥
ఏర్విలా ఎన్నై । తన్నాక్కి ఎన్నాల్ తన్నై ।
శీర్ పెర ఇన్ కవి । శొన్న తిరత్తుక్కే ॥

9. తిరత్తుక్కే తుప్పర వాం । తిరుమాలిం శీర్ ।
ఇర ప్పేదిర్ కాలం । పరుగిలు మార్వనో ॥
మరప్పిలా ఎన్నై । తన్నాక్కి ఎన్నాల్ తన్నై ।
ఉరప్పల ఇన్ కవి । శొన్న ఉదవిక్కే ॥

10. ఉదవి కైమ్మారు ఎన్నుయిర్ । ఎన్న ఉర్ఱే ఎణ్ణిల్ ।
అదువు మర్ఱు ఆంగవన్ తన్నదు । ఎన్నాల్ తన్నై ॥
పదవియ ఇన్ కవి । పాడియ అప్పనుక్కు ।
ఎదువు మొన్రు మిల్లై । శెయివ దింగు మంగే ॥

*11. ఇంగుం అంగుం । తిరుమాల్ అన్రి ఇన్మై కండు ।
అంగనే । వణ్ కురుగూర్ చడగోపన్ ॥
ఇంగనే శొన్న । ఓర్ ఆయిరత్తుళ్ ఇప్పత్తుం ।
ఎంగనే శొల్లిలుం । ఇన్బం పయక్కుమే ॥ (2) 3659

## తి.మొ.(7-9) అవతారిక, తి.మొ.(7-9-1)

### ప్రశ్నలు & జవాబులు

153. అందరిని ఒక్కసారి అనుగ్రహించే పరమాత్మ ఆళ్వార్ల విషయంలో ఏమి చేసాడు?!

జ. అందరిని ఒక్కసారి అనుగ్రహించే పరమాత్మ ఆళ్వార్ల విషయంలో తన అనుగ్రహవర్షమును పదే పదే కురిపిస్తూనే ఉన్నాడు.

154. ఆళ్వార్లకు పరమాత్మ పట్ల ఎంత ______ ఉందో ఆ శ్రియఃపతికి కూడా ఆళ్వార్ల మీద అంతే ______ ఉంది.

జ. ఆళ్వార్లకు పరమాత్మ పట్ల ఎంత భక్తి ఉందో, ఆ శ్రియఃపతికి కూడా ఆళ్వార్ల మీద అంతే వ్యామోహం ఉంది.

155. సర్వేశ్వరుని తత్త్వం ఎవరికి తెలుస్తుందని కేనోపనిషత్ చెప్పింది?

జ. సర్వేశ్వరుని తత్త్వం తమకు ఏమీ తెలియదని చెప్పే వారికే తెలుస్తుందని కేనోపనిషత్ చెప్పింది.

156. నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులెవరు?

జ. నేటి వ్యాఖ్యానంలో ప్రస్తావింపబడిన పూర్వాచార్యులు ౦౧: ఆళవందార్లు; ౦౨: శ్రీమద్భగవద్రామానుజాచార్యులు.

157. ఒక తి.మొ.కి మరొక తి.మొ.కి ఉండే అన్వయానికి ______ అని పేరు.

జ. ఒక తి.మొ.కి మరొక తి.మొ.కి ఉండే అన్వయానికి "సంగతి" అని పేరు.



# తి.మొ.(7-9-2), తి.మొ.(7-9-3), తి.మొ.(7-9-4), తి.మొ.(7-9-5)

**ప్రశ్నలు & జవాబులు**

158. తిరువాయ్మొళ్ళి సేవించిన వారికి కలిగే గౌరవాన్ని తమ ఆచరణ ద్వారా స్వామి ______ తెలిపారు.

జ. తిరువాయ్మొళ్ళి సేవించినవారికి కలిగే గౌరవాన్ని తమ ఆచరణ ద్వారా స్వామి "నంబి తిరువళ్ళిదునాడు దాసర్" తెలిపారు.

159. "ఆముదల్వన్ ఇవన్" అంటూ పూర్వాచార్యులలో ఎవరు ఎవరిని ఎక్కడ సంభోదించారు?


జ. శిష్యసమూహముతో కంచి చేరుకున్న స్వామి యామునాచార్యుల వారు కఋమాణిక్కమ్ ప్పెరుమాళ్ సన్నిధిలో మెట్టు వద్ద వేంచేసి యుండగా ఇళైయాళ్వారును (రామానుజుల వారిని) ఉద్దేశించి "ఆముదల్వన్ ఇవన్" అంటూ సంభోదించారు.

160. అస్పృష్ట సంసారగంధులైన నిత్యసూరులు మరియు సంసారులలో శ్రేష్ఠులైన ముముక్షువులు దేనిని ఆదరిస్తారు?

జ. అస్పృష్ట సంసారగంధులైన నిత్యసూరులు మరియు సంసారులలో శ్రేష్ఠులైన ముముక్షువులు సామగానతుల్యమైన "తిరువాయ్మొళ్ళి" ని ఆదరిస్తారు.

161. "ఏర్వలా" అంటే అర్థము - విశేషార్థము ఏమిటి?

జ. "ఏర్వలా" అంటే అందమే లేని అని సామాన్యార్థము. పాశుర భావాన్ననుసరించి భగవంతుని స్తుతించాలనే అభిరుచే లేని అని విశేషార్థము.



## తి.మొ.(7-9-6), తి.మొ.(7-9-7), తి.మొ.(7-9-8)

**ప్రశ్నలు & జవాబులు**

**162.** 8వ పాశురంలో "ఏర్విలా" అనడంలో అర్థమేమిటి?

**జ.** 8వ పాశురమైన ఆర్వనో ఆழி అఙ్గే ...లో "ఏర్విలా" అంటే "ఏ యోగ్యతా లేకపోయినను" అని అర్థము. ఆళ్వార్లు ఇలా వక్కాణించడములో తనకు "ఏ యోగ్యతా లేకపోయినను" తన చేత ఆ శ్రీమన్నారాయణుడు తిరువాయ్మొழி పాడించుకున్నాడని చెబుతున్నారు.

**163.** ఆళ్వార్లు స్వామిని "కున్దన్" (పరిశుద్ధ స్వభావం కలవాడు) అని సంభోదించడంలో అంతరార్థమేమిటి?


**జ.** పరమాత్మ ఆశ్రితుల పాపములను ఆనాశ్రితులకు బదిలీ చేసి ఆశ్రితులను పరిశుద్ధులను చేయు స్వభావము గలవాడు గావున ఆళ్వార్లు స్వామిని "కున్దన్" (పరిశుద్ధ స్వభావం కలవాడు) అని సంభోదించారు.

**164.** "పరమకవికళాల్" అనుట ద్వారా వ్యాఖ్యానంలో ఎవరిని ఉదహరించారు?

**జ.** "పరమకవిగళాల్" అనుట ద్వారా వ్యాఖ్యానంలో వ్యాసపరాశరాది మహర్షులను మరియు పొయ్గెయ్ ఆళ్వారాది ముదలాళ్వార్లను ఉదహరించారు.

**165.** వైకుణ్ఠనాథుడు" అని పిలిపించుకోవడం కన్నా స్వామికి ______ అంటేనే మిక్కిలి ప్రీతి.

**జ.** "వైకుణ్ఠనాథుడు" అని పిలిపించుకోవడం కన్నా స్వామికి "తిరువాయ్మొழிలో స్తుతింపబడినాడని చెప్పించుకొనడమే" మిక్కిలి ప్రీతి.



# తి.మొ.(7-9-9), తి.మొ.(7-9-10), తి.మొ.(7-9-11)

## ప్రశ్నలు & జవాబులు

**166.** ఆత్మసమర్పణం అంటే ఏమిటి? ఎప్పుడు చేస్తారు?

**జ.** చేతనులు ఆత్మను - ఆత్మ యొక్క సమస్త భారాన్ని పరమాత్మకు అప్పజెప్పడమే ఆత్మసమర్పణము. సమాశ్రయణ సమయమున చేతనులు ఆత్మసమర్పణం చేస్తారు.

**167.** సర్వముక్తి ప్రసంగం అంటే ఏమిటి?

**జ.** ఆత్మ సమర్పణ చేసిన వారికి మాత్రమే మోక్షమును అనుగ్రహించవలెనని పరమాత్మ నియమం. అటువంటి నియమము లేనప్పుడు అందరికీ మోక్షమును అనుగ్రహించవలసి వస్తుంది. ఆత్మ సమర్పణం చేసిన వారికిని - ఆత్మ సమర్పణం చెయ్యని వారికిని కూడా మోక్షమును అనుగ్రహించడమే సర్వముక్తి ప్రసంగమని చెప్పబడుతుంది.

**168.** "మఱప్పిలా" అంటే అర్థమేమిటి?

**జ.** "మఱప్పిలా" అంటే (ఉపకారము) మఱచిపోకుండుట / విస్మృతి లేకుండుట.



## తి.మొ.(7-9-9), తి.మొ.(7-9-10), తి.మొ.(7-9-11)

**ప్రశ్నలు & జవాబులు**

**169.** ఈ తి.మొ.లో తాయార్లను గురించి ఉటంకించిన పాశురాలేవి?

**జ.** ఈ తి.మొ.లో తాయార్లను గురించి 9, 11 పాశురములలో ఉటంకించబడినది.

**170.** ఈ పాశురాలని ఎలా సేవించినా, ఎందుకని ఫలితం లభిస్తుంది? ఏ ఫలితం లభిస్తుంది?

**జ.** ఈ పాశురములను ఎలా సేవించినా, సేవించిన వారికి ఆళ్వార్ల సంబంధముందనే నమ్మకముతో పరమాత్మ ఫలితాన్ని అనుగ్రహిస్తాడు. ఈ పాశురములను అనుసంధించిన వారికి నిత్యమాన ఆనందము (మోక్షానందం) లభిస్తుంది.

**171.** "అజ్ఞనే (ఆ విధము) - ఇజ్ఞనే (ఈ విధము) - ఎజ్ఞనే (ఏ విధము)" అనుట ద్వారా తెలిపిన "విధము" ఏమిటి?

**జ.** అజ్ఞనే (ఆ విధము) - ఇజ్ఞనే (ఈ విధము) - ఎజ్ఞనే (ఏ విధము) అనుట ద్వారా "త్రికరణశుద్ధిగా శ్రియఃపతియే రక్షకుడను అను భావము ఉండవలెను" అను విషయము (విధము) చెప్పబడింది.

**తి.మొ.(7-9) ఎన్రైక్కుమ్ పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=VCdKPLIZYGc&list=PLaXO6I4dXRbkuCu5mw7tiluOyUWI87bUs&index=6

**తి.మొ.(7-9) ఎన్రైక్కుమ్ పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRbkuCu5mw7tiluOyUWI87bUs



*1. ఇన్బం పయక్క । ఎజి*ల్ మలర్ మాదరుం తానుం । ఇవ్వేజు*లగై
ఇన్బం పయక్క ఇనిదు ఉడన్ వీర్ట్రిరిందు । ఆళ్ గిన్ర ఎంగళ్ పిరాన్ ॥
అన్బుర్త్రి అమరుందు ఉరై గిన్ర । అణి పొజి*ల్ శూజ్* తిరువారన్ విళై ।
అన్బుర్త్రి అమరందు వలం శెయిదు । కైతొజుం* నాళ్ గళుం ఆకుంగొలో ॥ (2) 3660

2. ఆకుం గొల్ ఐయం ఒన్రు ఇన్రి । అగలిడ ముర్ట్రివుం ఈరడియే ।
ఆకుం పరిశు నిమిరింద । తిరుక్కుర ళప్పన్ అమరుందు రైయుం ॥
మాగం తిగజ్* కొడి మాడంగళ్ నీడు । మదిళ్ తిరువారన్ విళై ।
మాగంద నీర్ కొండు తూవి వలం శెయిదు । కైతొజ* క్కూడుంగొలో ॥

3. కూడుం గొల్ వైగలుం । గోవిందనై మదుశూదనై కోళరియై ।
ఆడుం పరవై మిశై కండు । కైతొజు*దు అన్రి అవన్ ఉరైయుం ॥
పాడుం పెరుం పుగజ్* నాల్ మరై వేళ్వి ఐందు । ఆరంగం పన్నినర్ వాజ్* ।
నీడు పొజి*ల్ తిరువారన్ విళై తొజ* । వాయ్ క్కుంగొల్ నిచ్చలుమే ॥

4. వాయ్ క్కుంగొల్ నిచ్చలుం । ఎప్పొజు*దుం మనత్తీంగు నినైక్క ప్పెర ।
వాయ్ క్కుం కరుంబుం పెరుం శెన్నెలుం । వయల్ శూజ్* తిరవారన్ విళై ॥
వాయ్ క్కుం పెరుం పుగజ్* మూ ఉలగు ఈశన్ । వడ మదురై ప్పిరంద ।
వాయుక్కుం మణి నిర క్కణ్ణ పిరాన్ తన్ । మలరడి పోదుగళే ॥

5. మలరడి పోదుగళ్ ఎన్ నెంజత్తె ప్పొజు*దుం । ఇరుత్తి వణంగ ।
పలరడి యార్ మున్బు అరుళియ । పాంబణై అప్పన్ అమరుందు రైయుం ॥
మలరిన్ మణినెడు మాడంగళ్ నీడు । మదిళ్ తిరువారన్ విళై ।
ఉలగం మలి పుగజ్* పాడ । నం మేల్వినై ఒన్రుం నిల్లా కెడుమే ॥

6. ఒన్రునిల్లా కెడుం ముర్ట్రివుం తీవినై । ఉళ్ళి త్తొజు*మిన్ తొండీర్ ।
అన్రంగు అమర్ వెన్రు ఉరుప్పిణి నంగై । అణి నెడుం తోళ్ పుణరం దాన్ ॥
ఎన్రుం ఎపోదుం ఎన్నెంజం తుదిప్ప । ఉళ్ళే ఇరుక్కిన్ర పిరాన్ ।
నిన్ర అణి తిరువారన్ విళై ఎన్నుం । నీణగర మదువే ॥

7. నీణగరం అదువే । మలర్ శోలై గళ్ శూజ్* తిరువారన్ విళై ।
నీ ణగర త్తురై గిన్ర పిరాన్ । నెడుమాల్ కణ్ణన్ విణ్ణవర్ కోన్ ।
వాణపురం పుక్కు ముక్కణ్ పిరానై తులైయ । వెం పోర్ గళ్ శెయిదు ।
వాణనై ఆయిరం తోళ్ తుణిత్తాన్ । శరణ్ అన్రి మర్ట్రొన్రు ఇలమే ॥

8. అన్రి మర్ట్రొన్రిలం నిన్ శరణే ఎన్రు । అగల్ ఇరుం పొయి కైయిన్ వాయ్ ।
నిన్రు తన్ నీళ్ కజ*ళ్ ఏత్తియ । ఆనై ఇన్ నెంజిడర్ తీర్త పిరాన్ ॥
శెన్రు అంగు ఇనిదు ఉరైగిన్ర । శెజుం* పొజి*ల్ శూజ్* తిరువారన్ విళై ।
ఒన్రి వలం శెయ్య ఒన్రుమో । తీవినై ఉళ్లత్తిన్ శార్వల్లవే ॥

9. తీవినై ఉళ్ళత్తిన్ శార్వల్ల వాగి । తెళి విశుంబు ఏరల్ ఉర్ట్రాల్ ।
నావి నుళ్ళుం ఉళ్ళత్తుళ్ళుం । అమైంద తొజి*లి నుళ్ళుం నవిన్రు ॥
యావరుం వందు వణంగుం పొజి*ల్ । తిరువారన్ విళై అదనై ।
మేవి వలం శెయిదు కైతొజ* క్కూడుం గొల్ । ఎన్నుం ఎన్ శిందనైయే ॥

10. శిందై మర్ట్రొన్రిన్ తిరత్త తల్లా త్తన్మై । తేవపిరాన్ అరియుం ।
శిందై ఇనాల్ శెయివ దాన్ అరియాదన । మాయంగళ్ ఒన్రు మిల్లై॥
శిందై ఇనాల్ శొల్లినాల్ శెయిగైయాల్ । నిలత్తేవర్ కుజు* వణంగుం ।
శిందై మగిజ్* తిరువారన్ విళై ఉరై । తీర్తనుక్కు అర్ట్రు పిన్నే ॥

*11. తీర్తనుక్కు అర్ట్రు పిన్ । మర్ట్రోర్ శరణ్ ఇల్లై ఎన్రెణ్ణి । తీర్త్త నుక్కే
తీర్త మనత్తన నాగి । శెజుం* కురుగూర్ చడగోపన్ శొన్న ॥
తీర్తంగళ్ ఆయిరత్తుళ్ । ఇవై పత్తుం వల్లార్ గళ్లై । త్తేవర్ వైగల్
తీర్తంగళే ఎన్రు పూశిత్తు నల్గి ఉరైప్పర్ । తం దేవి యర్కే ॥ (2) 3670

## తి.మొ.(7-10) ఇన్బమ్ పయక్క పాశురాలు

## తి.మొ.(7-10) అవతారిక, తి.మొ.(7-10-1)

**ప్రశ్నలు & జవాబులు**

172. తిరువాయ్మొఴ్ఴి వినడానికే ఈ దివ్యదేశానికి తాయార్ల సమేతంగా పరమాత్మ వేంచేసి ఉన్నాడట...అది ఏ దివ్యదేశం? అక్కడి పెరుమాళ్ళు తాయార్ల తిరునామాలు వ్రాయండి.


జ. తిరువాయ్మొఴ్ఴి వినడానికే "తిరువాఱన్ విళై" దివ్యదేశానికి తాయార్ల సమేతంగా పరమాత్మ వేంచేసి ఉన్నాడు. అక్కడి పెరుమాళ్ళ తిరునామము "తిరుక్కుఱళప్పన్". తాయార్ల తిరునామము "పద్మాసన నాచ్చియార్".

173. "ఇన్బమ్ పయక్క" పాశురాలలో పరమాత్మ యొక్క _______ అనే గుణమును తెలిపారు.

జ. "ఇన్బమ్ పయక్క" పాశురాలలో పరమాత్మ యొక్క "ఆనందాతిశయము" అనే గుణమును తెలిపారు.

174. తిరువాఱన్ విళై దివ్యదేశానికి వెళ్ళి ఏమి చేయాలనుకుంటున్నారు ఆళ్వార్లు?

జ. తిరువాఱన్ విళై దివ్యదేశానికి వెళ్ళి అక్కడి తిరుకుఱళప్పన్ స్వామికి తి.మొ. విన్నవించుట ద్వారా వాచిక కైంకర్యము మరియు ప్రదక్షిణ నమస్కారాదులు చేయాలనుకుంటున్నారు ఆళ్వార్లు.



## తి.మొ.(7-10) అవతారిక, తి.మొ.(7-10-1)

### ప్రశ్నలు & జవాబులు

175. నేటి వ్యాఖ్యానాన్ని అనుసరించి శ్రీమద్రామాయణమ్ కంటే తిరువాయ్మొఴి దివ్యప్రబంధానికున్న గొప్పతనమేమిటి?


జ. శ్రీమద్రామాయణమ్ సీతమ్మ కథ. వాల్మీకి మహర్షి విరచించారు. కానీ కథానాయికయైన సీతమ్మ తన కథను వినలేదు. కుశలవులు గానం చేస్తుంటే శ్రీరామచంద్రుడు విన్నాడు. కానీ పరమాత్మయైన శ్రీమన్నారాయణుని పరంగా నమ్మాళ్వార్లు పాడిన తిరువాయ్మొఴి స్వయంగా పరమాత్మే నమ్మాళ్వార్ల నోట తాయర్ల సమేతంగా విని ఆనందించాడు. కాబట్టి నేటి వ్యాఖ్యానములో శ్రీమద్రామాయణమ్ కంటే తిరువాయ్మొఴి దివ్యప్రబంధమే గొప్పదని చెప్పబడింది.

176. పరమపదము కంటే _______ వాసమే ఆళ్వార్లు ఇష్టపడతారు.

జ. పరమపదము కంటే "తిరువాఱన్ విళై'" దివ్యదేశవాసమే ఆళ్వార్లు ఇష్ట పడతారు.

177. తిరువాఱన్ విళై దివ్యదేశానికి ఉన్న ఇతర తిరునామాలు ఏమిటి?


జ. తిరువాఱన్ విళై దివ్యదేశానికి ఉన్న ఇతర తిరునామాలు నీణగరమ్, వామనక్షేత్రమ్.



## ప్రశ్నలు & జవాబులు

**178.** ఈ దివ్యదేశంలో పన్నీరు చల్లుతూ ప్రదక్షిణం చెయ్యాలి! ఏ దివ్యదేశం? ఎందుకు?

**జ.** వామనావతార మెత్తిన శ్రీమన్నారాయణుడు ముల్లోకములను తన శ్రీపాదములతో కొలిచి బడలికతో ఉండడము వలన ఆ స్వామికి ఆ శ్రమ పోవు విధముగా పన్నీరు జల్లవలెనని ఆళ్వార్లు భావించారు. అందువలన తిరువాఱన్ విళై దివ్యదేశంలో పన్నీరు చల్లుతూ ప్రదక్షిణం చెయ్యాలని చెబుతారు.



## తి.మొ.(7-10-2), తి.మొ.(7-10-3)


**ప్రశ్నలు & జవాబులు**

**179.** చతుర్వేదములు, పఞ్చమహాయజ్ఞములు, షడంగాలు వ్రాయండి.

**జ.** చతుర్వేదములు: ౦౧: ఋగ్వేదము : యజ్ఞాదులలో పఠించు మంత్రములుగల వేదము, ౦౨: యజుర్వేదము : కర్మలను తెలియజేయు వేదము, ౦౩: సామవేదము : దేవతా స్తుతులను, సంగీత శాస్త్రమును తెలియజేయు వేదము, ౦౪: అధర్వణవేదము : భౌతిక విజ్ఞానమును తెలియజేయు వేదము.

పఞ్చమహాయజ్ఞములు: ౦౧: బ్రహ్మయజ్ఞము : వేదము చదువుకొనుట, లేదా వేదము అభ్యసించిన, పండితులను గౌరవించుట, ౦౨: దేవయజ్ఞము : ప్రతిరోజు భగవదారాధన చేయుట, ౦౩: పితృయజ్ఞము : తల్లితండ్రులకు తిరువధ్యయనం(తద్దినం) పెట్టుట, అమావాస్యలనాడు వారికి తర్పణము విడచిపెట్టుట, తండ్రి వంశాన్ని నిలబెట్టుట, ౦౪: భూతయజ్ఞము : కేవలం గృహస్తులు మాత్రమే అన్న పానాదులు స్వీకరింపకుండా, చుట్టుపక్కల ఉన్న మిగిలిన భూతములకు కూడా ఆహార పానీయములు సమర్పించుట, ౦౫: మనుష్యయజ్ఞము : అతిథి అభ్యాగతులను త్రికరణ శుద్ధిగా ఆదరించుట.

షడంగాలు: ౦౧: శిక్ష : వేదములందలి అక్షరములను, స్వరములను ఉచ్చరించు విధానము వివరించునది, ౦౨: వ్యాకరణము : శబ్ద, అపశబ్దములను, వాక్యనిర్మాణమును వివరించునది, ౦౩: ఛందస్సు : శ్లోక/పద్య రచనావిధానమును వివరించునది, ౦౪: నిరుక్తము : వేదమంత్రాలలోగల కఠినపదముల భావమును వివరించునది, ౦౫: జ్యోతిషము : కాలనియమమును వివరించునది, ౦౬: కల్పము : మంత్రములు పఠించుచూ చేయవలసిన కార్యములను వివరించునది.



# తి.మొ.(7-10-2), తి.మొ.(7-10-3)

## ప్రశ్నలు & జవాబులు


**180.** మూడవ పాశురంలో పరాత్పరుని ఏ తిరునామాలతో సంభోదించారు? ఏ గుణాలను సూచిస్తూ ఆయా సంభోదనలు చేసారు?

**జ.** మూడవ పాశురంలో పరాత్పరుని గోవింద - మధుసూదన - కోళరి (నారసింహ) అనే తిరునామములతో సంభోదించారు. ఈ సంభోదనలతో క్రమముగా పరాత్పరుని ఆశ్రితవాత్సల్యము, విరోధి నిరసన స్వభావము మరియు ఆశ్రితుల విరోధుల పట్ల స్వామి ప్రదర్శించు క్రౌర్య స్వభావమును సూచిస్తూ ఆయా సంభోదనలు చేసారు.

**181.** వేదాలు, వేదాంగాలకు తత్సమమైన దివ్యప్రబంధాలేవి?

**జ.** వేదములకు సమానమైన శ్రీపరాంకుశులు విరచించిన దివ్యప్రబంధములు: ౦౧: ఋగ్వేదము = తిరువిరుత్తమ్ (100 పాశురములు), ౦౨: యజుర్వేదము = తిరువాశిరియమ్ (7 పాశురములు), ౦౩: సామవేదము = తిరువాయ్మొళ్ళి (1102 పాశురములు), ౦౪: అధర్వవేదము = పెరియతిరువందాది (87 పాశురములు)

వేదాంగములకు సమానమైన శ్రీపరకాలులు విరచించిన దివ్యప్రబంధములు: ౦౧: పెరియ తిరుమొళ్ళి (1084 పాశురములు), ౦౨: తిరుక్కురున్దాణ్డకమ్ (20 పాశురములు), ౦౩: తిరువెళ్ళుక్కూర్తిరుక్కై (1 పాశురము), ౦౪: శిఱియ తిరుమడల్ (77½ పాశురములు), ౦౫: పెరియ తిరుమడల్ (148½ పాశురములు), ౦౬: తిరునెడుందాండకమ్ (30 పాశురములు)



## తి.మొ.(7-10-4), తి.మొ.(7-10-5)

**ప్రశ్నలు & జవాబులు**

182. మన పాపాలు పోవాలంటే ఏమి చెయ్యాలి?

జ. మన పాపాలు పోవాలంటే తిరువాఱన్ విళై దివ్య దేశమున వేంచేసి యున్న తిరుక్కుఱళప్పన్ యొక్క లోక ప్రసిద్ధ కల్యాణ గుణములను నిరంతరము మనసారా గానము చెయ్యాలి.

183. దివ్యదేశ సందర్శనం ఎప్పుడెప్పుడు చెయ్యాలి?


జ. దివ్యదేశ సందర్శనం నిత్యానుష్ఠాన సమయములో మానసికముగా చెయ్యాలి. ఆ సమయములో దివ్యదేశ సందర్శనం పరిపూర్తి కానప్పుడు భౌతికముగా దివ్యదేశ సందర్శనం చెయ్యాలి.

184. నేటి వ్యాఖ్యానపరంగా మానసికంగా స్వామిని నిత్యమూ సేవించే పూర్వాచార్యులు ఎవరు?

జ. నేటి వ్యాఖ్యానపరంగా మానసికంగా స్వామిని నిత్యమూ సేవించే పూర్వాచార్యులు "స్వామి ఇడైయాత్తుక్కుడి నంబి".

185. "పలరడియార్ మున్బు" అనే పాశురఖండ వ్యాఖ్యానన్నుసరించి స్వామి యెమ్బెరుమానార్ శిష్యులలో ప్రధానులు ఎవరు? ఆ విషయం ఎవరన్నారు?

జ. "పలరడియార్ మున్బు" అనే పాశురఖండ వ్యాఖ్యానన్నుసరించి స్వామి యెమ్బెరుమానార్ శిష్యులలో ప్రధానులు స్వామి "కూరత్తాళ్వాన్లు". ఆ విషయాన్ని "పెరియనంబి" గారన్నారు.



## తి.మొ.(7-10-6), తి.మొ.(7-10-7), తి.మొ.(7-10-8)

### ప్రశ్నలు & జవాబులు

**186.** వైష్ణవులంటే ఎవరు!?

**జ.** ఇతరులకు కలిగిన బాధను తమ బాధగా భావించువారే వైష్ణవులు.

**187.** గజేంద్రాళ్వాన్ కి _______ మోక్షం వస్తే, మొసలికి _______ నుండి మోక్షం వచ్చింది.

**జ.** గజేంద్రాళ్వాన్ కి సాక్షాన్మోక్షం వస్తే, మొసలికి శాపము నుండి మోక్షం వచ్చింది.

**188.** కరి (ఏనుగు) తో పాటు మకరి (మొసలి) కి ఎందుకు మోక్షం వచ్చింది!?

**జ.** పరమభాగవతుడైన కరి (ఏనుగు) పాదములను పట్టుకున్నందున కరి (ఏనుగు) తో పాటు మకరి (మొసలి) కి కూడా మోక్షం వచ్చింది.



## తి.మొ.(7-10-6), తి.మొ.(7-10-7), తి.మొ.(7-10-8)

### ప్రశ్నలు & జవాబులు

189. ఈ తి.మొ.ని అనుసరించి మనకు ఉపాయము (ప్రాపకము / సాధనము) శ్రియఃపతి అయితే ఉపేయము (ప్రాప్యము / ఫలము) _______.

జ. ఈ తి.మొ.ని అనుసరించి మనకు ఉపాయము (ప్రాపకము / సాధనము) శ్రియఃపతి అయితే ఉపేయము (ప్రాప్యము / ఫలము) తిరువాఱన్ విళై దివ్య దేశము.

190. "ఆనైయిన్ నెఞ్జిడర్" అనుట ద్వారా ఆళ్వార్లు ఏమి చెప్తున్నారు?

జ. "ఆనైయిన్ నెఞ్జిడర్" అంటే "గజేంద్రుని మనోవ్యథను పోగొట్టిన పరమాత్మ". అనగా "కష్టంలో ఉన్న తానెంత పిలిచినా, ఆ స్వామి వచ్చి నన్ను రక్షించకపోతే లోకులు పరాత్పరుని ఆశ్రితరక్షణ యందు సందేహిస్తారేమో" అనే గజేంద్రుని మనోవ్యథను పోగొట్టారు స్వామి అని ఆళ్వార్లు చెప్తున్నారు.

191. ఈ తి.మొ.లో ఆళ్వార్లు పరోపదేశం చేసిన పాశురమేది?

జ. ఈ తి.మొ.లో "ఒన్రు నిల్లా కెడుమ్...." అనే 6వ పాశురములో ఆళ్వార్లు పరోపదేశం చేసారు.



## తి.మొ.(7-10-9), తి.మొ.(7-10-10), తి.మొ.(7-10-11)

**ప్రశ్నలు & జవాబులు**

192. పరమ రహస్యమైన శరణాగతి (చరమశ్లోకము) ని గీతాచార్యుడు అర్జునునికి ఎందుకు బోధించాడు? భగవద్రామానుజులు ఆర్తికలవారికెందుకు చెప్పారు?

జ. పరమ రహస్యమైన శరణాగతి ( చరమశ్లోకము )ని గీతాచార్యుడు ఆర్తిగల అర్జునునికి ద్రౌపది మీద గల ప్రేమతో బోధించాడు. అదే విధముగా శ్రీమద్భగవద్రామానుజలవారు ఆర్తికలవారి మీద ప్రేమతో పరమ రహస్యమైన శరణాగతి (చరమశ్లోకము)ని వారి ఉజ్జీవనార్థము అనుగ్రహించారు.

193. "పురుషార్థము" అంటే ఏమిటి?

జ. "పురుషార్థము" అంటే "పురుషుని (చేతనుని) చే అర్థించబడునది" అని అర్థము.

194. 9వ పాశురంలో పరమపదాన్ని సూచించే పాశురపదమేది? దాని అర్థమేమిటి?

జ. 9వ పాశురంలో పరమపదాన్ని సూచించే పాశురపదం "తెళి విశుమ్బు" అంటే జ్ఞానముచే ప్రకాశించునదని అర్థము.

195. ఆళ్వార్లకు పరమపదం కంటే _______ దివ్యదేశంపైనే పరమప్రీతి.

జ. ఆళ్వార్లకు పరమపదం కంటే "తిరువాఱన్ విళై" దివ్యదేశంపైనే పరమప్రీతి.



## తి.మొ.(7-10-9), తి.మొ.(7-10-10), తి.మొ.(7-10-11)

### ప్రశ్నలు & జవాబులు

196. "నిలత్తేవర్" అంటే ఏమిటి?
జ. "నిలత్తేవర్" అంటే "భూమి యందు దేవతలు" అనగా "ముముక్షువులు" అని అర్థము.

197. గంగకు పవిత్రత ఎలా వచ్చింది?
జ. శ్రీమన్నారాయణుని పాదముల నుండి ఉద్భవించిన కారణమున గంగకు పవిత్రత వచ్చింది.

198. "అపర్వణిలో సముద్రస్నానం కూడదు" అంటే ఏమిటి?
జ. పున్నమి - అమావాస్యలను పర్వములు అంటారు. మిగిలిన రోజులలో సముద్ర స్నానం నిషిద్ధము. అందుకే "అపర్వణిలో సముద్రస్నానం కూడదు" అని చెబుతారు.

199. "ఇన్బమ్ పయక్క" పాశురములు సేవిస్తే కలుగు ఫలమేమిటి?
జ. "ఇన్బమ్ పయక్క" పాశురములు సేవించిన వారు పరమపావనులు అని దేవతలు అనునిత్యము తమ పట్టమహిషుల ముందర వారిని కొనియాడెదరని ఫలశ్రుతి.

**తి.మొ.(7-10) ఇన్బమ్ పయక్క పాశురముల అనుసంధానం -**
https://www.youtube.com/watch?v=m5gaPuYC7KQ&list=PLaXO6I4dXRblge0Ix8GmV8fyaDDvzsjbV&index=7
**తి.మొ.(7-10) ఇన్బమ్ పయక్క పదికం ప్లేలిస్టు -**
https://www.youtube.com/playlist?list=PLaXO6I4dXRblge0Ix8GmV8fyaDDvzsjbV



## తి.మొ. ఏడవ పత్తు సింహావలోకనం

**ప్రశ్నలు & జవాబులు**

**200.** ఈ పత్తులో అయోధ్య పాశురాలు ఏవి?
**జ.** ఈ ఏడవ పత్తులో తి.మొ.(7-5) "కఱ్పారిరామపిరానై యల్లాల్" పాశురాలు అయోధ్య పాశురాలుగా స్వామి కూరత్తాళ్వాన్ల నిర్వాహమ్.

**201.** ఏడవ పత్తు మొత్తం మీద ప్రతిపాదితమైన శ్రియఃపతి యొక్క కళ్యాణ గుణ మేది?
**జ.** ఏడవ పత్తు మొత్తం మీద ప్రతిపాదితమైన శ్రియఃపతి యొక్క కళ్యాణ గుణము "శక్తిమత్త్వమ్".

**202.** ఈ పత్తులో ప్రణవం, నమః, నారాయణ పదముల అర్థాలను ప్రతిపాదించే తి.మొ.లు ఏవి?
**జ.** ఈ పత్తులో ప్రణవం, నమః, నారాయణ పదముల అర్థాలను ప్రతిపాదించే తి.మొ.లు క్రమముగా తి.మొ.(6-10) ఉలగముండ పెరువాయ, తి.మొ.(7-1) ఉణ్ణిలావియ మరియు తి.మొ.(7-2) కంగులుమ్ పగలుమ్.

**203.** ద్వయం, చరమం ప్రతిపాదించే తి.మొ.లు ఏవి?
**జ.** ద్వయ మంత్రములోని "శ్రీమత్" అర్థాన్ని ప్రతిపాదించేది తి.మొ.(7-2) "కంగులుమ్ పగలుమ్" మరియు ద్వయ మంత్రములోని పూర్వభాగాన్ని, చరమ శ్లోకమును తి.మొ.(6-10) "ఉలగమ్" ప్రతిపాదిస్తుంది.

**204.** ఇంద్రియనిగ్రహం కావాలంటే ఏ పాశురాలు సేవించాలి?
**జ.** ఇంద్రియనిగ్రహం కావాలంటే తి.మొ.(7-1) "ఉణ్ణిలావియ" పాశురాలు సేవించాలి.

**205.** చేపట్టిన పని చివరిదాకా నిరాటంకంగా సాగడానికి ఏ పాశురాలు సేవించాలి?
**జ.** చేపట్టిన పని చివరిదాకా నిరాటంకంగా సాగడానికి తి.మొ.(7-8) "మాయా వామనన్" పాశురాలు సేవించాలి.

## తి.మొ. ఏడవ పత్తు సింహావలోకనం

### ప్రశ్నలు & జవాబులు

**206.** ముగ్గురు పిరాట్టిమార్లను గురించి కీర్తించిన పాశురమేది?

**జ.** ఏడవ పత్తులో రెండవ దశకమైన "కంగులుమ్ పగలుమ్" పాశురములలో తొమ్మిదవ పాశురమైన "ఎన్ తిరుమగళ్ శేర్ మార్వనే యెన్నుమ్...." అనే పాశురములో ముగ్గురు పిరాట్టిమార్లను గురించి కీర్తించారు.

**207.** ఈ పత్తులో ఆళ్వార్లు నాయికగా, తల్లిగా, చెలికత్తెగా అనుగ్రహించిన తి.మొ.లు ఏవి?

**జ.** ఈ పత్తులో ఆళ్వార్లు నాయికగా తి.మొ.(7-3) "వెళ్ళైశురిశఙ్గు", తి.మొ.(7-7) "ఏఴైయరావి" పాశురములు మరియు తల్లిగా తి.మొ.(7-2) "కంగులుమ్ పగలుమ్" పాశురములు అనుగ్రహించగా, చెలికత్తెగా ఏ పాశురములు అనుగ్రహించలేదు.

**208.** ఏ పాశురాలు సేవిస్తే పెరుమాళ్ళ కైంకర్యమునందు ప్రీతి కలుగుతుంది?

**జ.** తి.మొ.(7-3) "వెళ్ళై శురిశంగు" పాశురములు సేవిస్తే పెరుమాళ్ళ కైంకర్యమునందు ప్రీతి కలుగుతుంది.

**209.** రెండు ఫలితాలు అనుగ్రహించిన విలక్షణమైన తి.మొ. ఏది?

**జ.** తి.మొ.(7-5) "కఱ్పార్" రెండు ఫలితాలు అనుగ్రహించిన విలక్షణమైన తి.మొ.
౦౧ : ఈ పాశురములు అనుసంధించిన వారికి తత్త్వము సుకరముగా బోధ పడుతుంది.
౦౨ : శ్రియఃపతికి దాసులౌతారు.

**210.** పరమపదంలోని పరమాత్మ యొక్క ప్రాప్యప్రాపకత్వాన్ని అనుసంధించిన తి.మొ. ఏది?

**జ.** తి.మొ.(7-6) "పామరు" పరమపదమున పరమాత్మ యొక్క ప్రాప్యప్రాపకత్వాన్ని అనుసంధించిన తి.మొ.

**211.** నిత్యగుణానుభవం లభింప చేసే పాశురాలేవి?

**జ.** నిత్యగుణానుభవం లభింప చేసే పాశురములు తి.మొ.(7-7) "ఏఴైయరావి" పాశురములు.

భాగవతుల సంతోషం కోసం మాకు తోచిన ఈ కైంకర్యాన్ని మీకు సమర్పిస్తున్నాము. ఏమైన తప్పులు ఉంటే మావిగా భావించి, ఒప్పులు ఉంటే పద్మజ అమ్మగారివిగా భావించి, మీ యొక్క సహకారాన్ని మాకు అందించి, మమ్మల్ని ఆశీర్వదించండి.

*- Bhavana Lakshmi Chunduru &*
*Vamsidhar Chunduru*